17 వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,31 జూలై 2024


# అన్నిటికంటే బుట్టాయిగూడెం ఆసుపత్రి బెస్ట్ : ఎమ్మెల్యే బాలరాజు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** తాను తనిఖీ చేసిన అన్ని ఆసుపత్రులు కంటే బుట్టాయగూడెం ఆసుపత్రి బెస్ట్ ఆసుపత్రి అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్నిమంగళవారంసాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ గదిని చిన్నపిల్లల వార్డు, వివిధ వార్డులు పరిశీలించి ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలోనివైద్యం ఏ విధంగా అందుతుందని రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో తాను తిరిగిన అన్ని ఆసుపత్రుల కంటే బుట్టాయిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రం బాగుందని తెలియజేశారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉందని అలాగే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు రోగులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన తెలియజేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న విగ్రహా లను త్వరలోనే మంత్రులతో ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కరాటం సాయిబాబా, ఆసుపత్రి సూపర్నెంట్ వసుంధర,వైద్యులు జనార్ధన్ రావు,హేమంత్, జనసేన పార్టీ నాయకులు గంగా భవాని, కైగల సూరిబాబు, ఎస్సై వెంకన్న ఉన్నారు.

## పంట నష్టం అంచనా వేస్తున్నాం..

# రైతులకు సాయం అందిస్తాం





**– రాష్ట్ర వ్యవసాయ శాఖ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఎర్రకాలవముంపుబారినపడి నష్టపోయిన పంటను అంచనా వేసి రైతులకు త్వరలోనే పరిహారం అందించే ఏర్పాట్లు చేస్తామని వ్యవసాయ శాఖ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచనల మేరకు తాడేపల్లిగూడెం మండలం నందమూరు, జగన్నాధపురం, మాధవరం గ్రామాల నందు మంగళవారం అయన పర్యటించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎర్రకాలవ వంపు బారినపడి రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం అధికారులతో చర్చించామని త్వరలోనే ఎర్ర కాలువ గట్లు పటిష్టం చేసి ఎర్రకాలువ ముంపు నివారణ చర్యలు చేపడతామన్నారు.అంతే కాకుండా రైతులు తక్కువ కాలవ్యవధికల వరి రకాలను వేసుకోవడం ద్వారా పంట త్వరితగతిన చేతికందే అవకాశం ఉంటుందన్నారు. అధికారులంతా రైతుల పరిస్థితి నిశితంగా పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలని ప్రభుత్వం రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆలోచిస్తుందన్నారు. నష్టపరిహార అంచనా విషయంలో ఏ చిన్న పొరపాటు జరిగిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆ పరిస్థితి దృష్టిలో ఉంచుకుని క్షుణ్ణంగా పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,జిల్లా ప్రభుత్వ అధికారులు, ఉమ్మడి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం






**– వీడియో కాన్ఫరెన్స్‌లో ఏర్పాట్లు తెలిపిన జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో ఆగష్టు, 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారుల ఇంటివద్దే పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి చెప్పారు. ఆగష్టు, 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాట్లను సీఎస్‌కు కలెక్టర్ వెట్రి సెల్వి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగష్టు, 1వ తేదీ ఉదయం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,1వ తేదీనే 90 నుండి 95శాతం మేర పెన్షన్లు పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్ల పంపిణీకి గ్రామ,వార్డ్ సచివాలయ సిబ్బంది సేవలను వినియోగిస్తున్నామని, అదనపు సిబ్బందిగా వివిధ శాఖలలోని జూనియర్ అసిస్టెంట్, తదితర సిబ్బంది సేవలు వినియోగిస్తున్నామన్నారు.అదనపు సిబ్బందికి బయో మెట్రిక్ యంత్ర పరికరం వినియోగంపై శిక్షణ అందించడం జరిగిందన్నారు.

గిరిజన మండలాల్లో పెన్షన్ల పంపిణీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు,డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి ఆర్.విజయరాజు, ఏలూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రయ్య,ప్రభృతులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో జనసేన క్రియాశీల సభ్యత్వం



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన మహాయజ్ఞం 4వవిడత జనసేన క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గంలోని నరసాపురం,మొగల్తూరుమండలాల్లో మంగళ వారం చురుగ్గా కొనసాగింది.శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సారవ,పసలదీవి,పేరుపాలెం నార్త్,కొత్త పాలెం,శేరేపాలెం తదితరగ్రామాల్లోనిర్వహించారు.

జనసేన క్రియా శీల సభ్యత్వం వల్ల కలిగే లాభాలను ఎమ్మెల్యే నాయకర్ ఈ సభల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఎంపీ లేఖలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:**కొయ్యల గూడెం మండలం గవరవరం గ్రామ శివారు వెంకాయపాలెంలో పాడైవ రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించటానికి అవసరమైన చర్యలు తీసుకుని ,అంచనాలు సిద్దంచేసి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ విషయంపై తీసుకున్న చర్యలను 15 రోజుల్లో తెలియ చేయాలని ఆయన జిల్లా పంచాయతీ ఎస్ఈకి లేఖ వ్రాశారు. అంతకు ముందు వెంకాయపాలెం గ్రామనివాసి గోపిన ఉమామహేశ్వరి సోషల్ మీడియా ద్వారా తెలిపిన సమస్య పై యంపి పుట్టా మహేష్ కుమార్ స్పందించారు. అలాగే కామవరపు కోట మండలం కళ్ళచెరువు-రంగాపురం మధ్యన శిధిలమైన వంతెన స్థానంలో గుండేరు వాగుపై కొత్త వంతెన నిర్మించాలని,ఈ వంతెన నిర్మాణం పూర్తయితే కామవరపుకోట లింగపాలెం, చింతలపూడి మండలాలకు రవాణా సౌకర్యాలు,ముఖ్యంగా రైతులు పండించిన పంటల రవాణా మెరుగు పడతాయని ఎంపీ తెలిపారు. అంతేకాకుండా తెలంగాణా రాష్ట్రం నుండి నూజివీడు,చింతలపూడి మీదుగా ద్వారకాతిరుమల ఆలయం చేరుకోవటానికి ప్రధాన మార్గం కాబట్టి ప్రాధాన్యత ప్రతిపాదికన పరిశీలించి, నూతన వంతెన మంజూరు కు అవసరమ్కైన చర్యలు, అంచనాలు సిద్దం చేయాలని సంబంధిత అధికారులకు లేఖ ద్వారా తెలియచేశారు. సౌదీ అరేబియాలో చిక్కుకున్న ఏలూరు వాసి జుబేర్ ను కాపాడాలని ,పత్రికల లో ప్రచురితమైన వార్తలకు స్పందించిన యంపి పుట్టా మహేష్ కుమార్ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ని కోరతూ లేఖ వ్రాశారు.

## పశువుల షెడ్లకు రుణాలు అందజేత

**– పశు సంవర్ధక శాఖ జెడి**
**డాక్టర్ సాయి బుచ్చారావు వెల్లడి**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** పాడి పశువులు, గొర్రెలు, మేకలు,కోళ్ళ పెంపకం దార్ల ( చిన్న,సన్నకారు రైతులు)కు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సాయిబుచ్చారావు వెల్లడించారు. మంగళవారం ఆయన ప్రకటనలో పేర్కొంటూ పశువుల షెడ్ కు 90 శాతం, గొర్రెలు మేకలు కోళ్ల షెడ్ లకు 70 శాతం నిర్మాణ ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. అలాగే పశువులకు పశు గ్రాశాలను పెంచుటకు స్టేజీలు వారీగా రెండు సంవత్సరాలకి సుమారు రూ.85 వేల ఇస్తుందని కావున రైతు సోదరులు ఈ పథకాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వరద తగ్గేవరకు బాధిత కుటుంబాలకు బాసట

**– రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల**



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** మండలం బాడవ గ్రామాన్ని వరద నీరు దిగ్బంధం చేయడంతో ఆరు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణం చేస్తూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు వరద నీటిలోనే తిరిగారు. వరద బాధితులను పరామర్శించి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నీట మునిగిన వరిపొలాలనుపరిశీలించారు.వరద బాధితులకు ప్రభుత్వ సాయంగా 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు,కాయ కూరలు మంత్రి అందజేశారు. వరద నీటిలోనే నిల్చొని బాధితులతో కలిసి మంత్రి రామానాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశంజనసేన,బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి నట్టుగా కృష్ణమ్మ తల్లి కూడా ఆశీర్వదించడంతో శ్రీశైలం తో సహా ప్రాజెక్టులన్ని నిండుతున్నాయని మంత్రి తెలిపారు.శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డిపాడు నుండి ప్రతిరోజు అవసరమైన నీరును రాయల సీమకు అందిస్తున్నామని తెలిపారు. హంద్రి నీవా ద్వారా నీరు విడుదల చేయమని ఆదేశించిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజక వర్గ ఇంచ్చార్చి పొత్తూరిరామరాజు, మండల వరద సహాయక ప్రత్యేక అధికారి బి.వెంకట రమణ,తహాశీల్దారు సి.హెచ్.విజయశ్రీ, మండల వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి రాయి విజయ వెంకట దుర్గ,యంపిటిసి సభ్యులు ఇంటి బాబూరావు పాల్గొన్నారు.

# పద్ధతులు మార్చుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు





**– ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆగ్రహం**

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** వ్యవసాయశాఖ అధికారి ఎం వేణుమాధవ్ ఎన్నడు సమాచారం తమకు తెలపడంలేదని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధికారిని నిలదీశారు. శాఖ సమాచారం వాట్సాప్‌లో పెడుతున్నామని ఏవో బదులిచ్చారు.వాట్సాప్ మెసేజ్‌లో సర్వసభ్య సమావేశంనడుపుతామా?అని ఎంపిపిప్రశ్నించారు.అనంతరం ఎంఈఓ నరేష్ కుమార్‌ను జడ్పీస్కూల్లో జరిగే కార్యక్రమం తమకు తెలపకుండా ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.వైద్యఆరోగ్యశాఖ అధికారి రాకపోవడం దిగువస్థాయి సిబ్బంది సమావేశానికిరావడంతోసభ్యులు విస్తుపోయారు. వారు సరైన సమాచారంఇవ్వలేకపోయారు.ఈదశలోఎంపీపీ మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో శిలాఫలకాలు ధ్వంసం చేయడంపై పెట్టిన కేసుల్లో ఎంతవరకు పురోగతి ఉందో తెలిపేందుకు పోలీస్ శాఖ రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తమ పేర్లు లేకపోవడం వల్లే శిలాఫలకాలు ధ్వంసం చేశారని ఒక సభ్యుడు పలకడంతో రగడ జరిగింది. సభ్యులు అధికారుల మధ్య సమన్వయ లోపంతో జవాబుదారితనం కొరవడినట్లు స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా సభ్యులు కాని వారు అధికారులను నిలదీయడం గమనార్హం పూర్తిస్థాయి సమాచారం తో సమావేశానికి అధికారులు రాకపోవడంతో సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో మురళి గంగాధరరావు, ఈవో పిఆర్డి దూలం లక్ష్మీనారాయణ,జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ,వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరిరాధ, కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, ఎంపీటీసీలు, సర్పంచులు,వివిద శాఖల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దోమల సమస్యను పరిష్కరించండి : కౌన్సిలర్ల వినతి





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలో పరిశుభ్రత లోపించిందని తద్వారా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్లు సమావేశంలో ధ్వజమెత్తారు. మున్సిపల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన మంగళవారం జరిగింది.

ఈ సమావేశంలో 26 వ వార్డ్ కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్ మాట్లాడుతూ జనసేన పార్టీ స్తూపం రోడ్డుపైకి కడుతున్నారని దీనిని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.

ఈ విషయమై ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్,వన్నెం రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలోఅనేక పార్టీల స్థూపాల నిర్మించారని, పట్టణంలోని అనేక భవనాలు నిబంధన లకు విరుద్ధంగా ఉన్నాయని వాటన్నింటినీ తొలగించిన అనంతరం జనసేన స్థూపం పై చర్యలు తీసుకోవాలన్నారు. వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత లోపించిందని శానిటేషన్ అధికారులుచర్యలు తీసుకోక పోవడం వల్ల దోమలు పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నార న్నారు. ఎన్నిసార్లు చెప్పినాఅదే తీరు అధికారుల అవలంబిస్తున్నారని కౌన్సిలర్ సఖినేటిపల్లి సురేష్ అన్నారు.

నూతనంగా నిర్మించిన గృహాలకు మున్సిపల్ అధికారులు పన్ను వేయకుండా లంచాలు తీసుకుని వదిలేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలనికోరారు. పలువురు కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రశ్నలకు కమిషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావు సమాధానం ఇచ్చారు.పలు సమస్యలపై పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు.

## 22 కిలోల గంజాయి స్వాధీనం- నలుగురి అరెస్ట్



**కైకలూరు,మేజర్ న్యూస్:** గత కొంతకాలంగా విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు ఏ వీధిలో చూసిన ఏ ఊరిలో పరిశీలించిన అమ్మకాలు కొనసాగుతున్నాయని స్థానికులు బాహాటంగానే చెపుతున్నారు. ఎట్టకేలకు పోలీసులు నిగా పెట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధానంగా కైకలూరు, కలిదిండి ప్రాంతాలలో కొంత మంది గంజాయి అక్రమ రవాణా,అమ్మకాలు కొనసాగిస్తున్నారు అనే సమాచారం మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పి ఈ.శ్రీనివాసులు, ఆదేశాలపై కైకలూరు రూరల్ సిఐ బి. కృష్ణ కుమార్, కలిదిండి ఎస్ఐ ప్రియ కుమార్ కలిసి నలుగురు ముద్దాయి లను అరెస్టు చేసి రిమాండ్ పంపారు. ఎలికే రాజేష్, దేవపూడి గ్రామం,సురేంద్ర,సాన రుద్రవరం గ్రామం, కొడాలి నాగేంద్ర వర్మ,కలిదిండి గ్రామం సయ్యద్ నవయుత్ కైకలూరు ఆయా గ్రామాలకు చెందినవారు. ఈ నలుగురు గత కొంతకాలంగా గంజాయి త్రాగడానికి , అక్రమంగా తెచ్చి కలిదిండి మండలంలో అమ్మడానికి బాగా అలవాటు పడినట్లు తెలిపారు.అదేవిధంగా గత 15 రోజుల క్రితం గోకవరం గ్రామం నుండి గంజాయి తెచ్చి వెంకటాపురం పంట కాలవ వద్ద దాచిపెట్టి మంగళవారం అమ్మడానికి తీసుకొని వెళ్తుండగా కలిదిండి ఎస్ఐ ఎస్ ప్రియ కుమార్‌కి రాబడిన సమాచారం మేరకు సిఐ కృష్ణ కుమార్,ఎస్ఐ సదరు నలుగురు వ్యక్తుల్ని అరెస్టు చేసి 22 కేజీల గంజాయిని స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి ముద్దాయిలు రిమాండ్ కు పంపించమని పోలీసులు తెలిపారు.

## జీవో నెంబర్ 85 పునరాలోచన చేయాలి


**– ఎమ్మెల్యే పితానికి వైద్యుల బృందం వినతి**



**పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 85 ను పునరాలోచించాలని కోరుతూ ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేశారు. పోడూరుమండలంకొమ్ము చిక్కాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్స్ కలిసి. ప్రభుత్వ వైద్యుల పీజీ ప్రవేశం కొరకు తెచ్చిన ఇన్సర్విస్ కోటాను తగ్గిస్తూ విడుదల చేసిన జీవో 85 గురించి ప్రభుత్వం పునరాలోచన చేయాలని డాక్టర్ లావణ్య కోరారు. వైద్యుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు.

ఆచంట నియోజకవర్గ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని,డాక్టర్ లావణ్య,డాక్టర్ సత్యవతి డాక్టర్ ప్రదీప్,డాక్టర్ సుప్రజా,డాక్టర్‌షవీర్, డాక్టర్ ఉమా శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** బుట్టాయిగూడెం మండలం కన్నాపురం ఐటిడిఎ ఆఫీస్ నందు అధికారులతో సమీక్షా జరిపిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సుమారు 10 శాఖల అధికారులతో సమీక్ష జరిపి పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన బడ్జెట్ ఉంటే పూరి చేయాలని కోరారు.

మిగిలిన పనులు సంబందించిన రికార్డు ఇవ్వవలసిందిగా అధికారులను కోరారు. నా సాయశక్తుల సీఎంని,డిప్యూటీ సీఎంకి ఏజెన్సీ అవసరలు తెలియపరిచి నియోజకవర్గనికి నిధులు వచ్చేలా కృషిచేస్తామన్నారు. మనమందరం ఒక కుటుంబంలా కలిసి పనిచేద్దాం మన నియోజకవర్గాని మంచి అభివృద్ధి వైపు నడుపుదాం అని ఎమ్మెల్యే అన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
బుధవారం,
31 జూలై 2024


# ఆదాయపు పన్ను పై అవగాహన సదస్సు



పాలకొల్లు,మేజర్ న్యూస్:స్థానిక ఎంఎంకేఎన్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు,రిఫండ్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను అధికారి ఆర్ ఎస్ ఆర్ మూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసే సమయం జూలై 31 దాకా ఉందని అందరూ సరైన ఆధారాలతో మాత్రమే డిడక్షన్స్ క్లైమ్ చేయాలని కోరారు. ఈ సదస్సులో ఇన్స్పెక్టర్ గిరీష ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసే ప్రక్రియతో పాటుగా పాత, కొత్త పన్ను విధానాలలో ఉండే వ్యత్యాసంతో పాటు, కొత్త పన్ను విధానంలో ఉండే లాభాలను కూడా వివరించారు.సదస్సుకు హాజరైన ఉపాధ్యాయులు పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాని మాట్లాడుతూ సరైన సమయంలో ఈ అవగాహన కార్యక్రమం తమ పాఠశాలలో జరగటం చాలా ఉపయుక్తంగా ఉందని తెలిపారు.

# 2 నెలలుగా పనిచేయని జనన మరణ నమోదు యాప్




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** గత రెండు నెలలుగా మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసే జనన, మరణ నమోదు యాప్ పనిచేయడం లేదని మున్సిపల్ కార్యాలయంలో అధికారులు చెబుతున్నారు, రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొందని వారు సమాధానం ఇస్తున్నారు, విదేశాలకు వెళ్లే విద్యార్థులు కొందరు అప్లికేషన్ పెట్టి నెలలు గడుస్తున్న సర్టిఫికెట్లు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు, సంబంధిత శాఖ మంత్రి త్వరితగతిన యాప్ను సరిచేసి జనన మరణాలు సర్టిఫికెట్లు పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# హెచ్ఎంలు ఆహార పదార్థాలు పరిశీలించాకే పిల్లలకు పెట్టాలి





**- మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే సహించేది లేదు**
**- విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జెసి ధాత్రిరెడ్డి**

**ఏలూరు,మేజర్ న్యూస్:**మధ్యాహ్నం భోజన పథకం ఆహార పదార్థాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పరిశీలించిన తరవాతే పిల్లలకు పెట్టాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆదేశించారు.స్థానిక ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ మెనూ ప్రకారంగా తప్పనిసరిగా ఆహారాన్ని అందించాల్సిందేనని ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్ని సహించబోనన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు హాస్టల్స్లోను,అంగన్వాడీ కేంద్రాల్లోను, పాఠశాలల్లోను పిల్లలకు అందిస్తున్న నిత్యావసర వస్తువులైన కోడిగ్రుడ్డు, పోర్ట్ ఫైడ్ బియ్యాన్ని, తదితర వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో స్టోర్ రూమ్, వంటశాల, మధ్యాహ్నం భోజన పథకాన్ని, విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిష్టరును పరిశీలించారు. అదే విధంగా స్థానిక ద్వారకానగర్, తంగెళ్లమూడి 196వ నెంబరు అంగన్ వాడీ కేంద్రం నిర్వహణ,పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు , స్థానిక అమీనాపేట నెం.1 గల ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఉన్న, బియ్యం నిల్వ ఉంచే గదిని, వంటశాల పరిశీలించారు.జాయింట్ కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, బిసి, సోషల్ వెల్ఫేర్ జెడి నాగమణి,జయ ప్రకాష్, డిఎం సివిల్ సప్లైయిస్ మంజూ భార్గవి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్. రాజు, డివైఇఓ ఎ. రవిప్రకాష్, డిఇఓ ఆఫీసు ఎ. షరీఫ్, యంఇఓ ఆర్. రంగయ్య, ఫుడ్ సేఫ్టి ఆఫీసర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ పై సరికొత్త ప్రచారం



నర్సాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలో వాహనాల ద్వారా ప్రతిరోజు ప్రచారం చేస్తూ చెత్తను సేకరిస్తూ ఉంటారు. ఈ వాహనాలకు మైకు అమర్చ ఉంటుంది. వచ్చేనెల 1వ తేదీన పెన్షనర్లకు ఇంటి దగ్గరే పెన్షన్ సొమ్ము అందించనున్నారు. గతంలో రెండు నెలలు బ్యాంకు, సచివాలయాల చుట్టూ తిరిగి లబ్ధిదారులు ఇబ్బంది పడ్డారు. వచ్చేనెల అందరికీ ఇంటి దగ్గరే అందించే ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలి. ప్రత్యేకంగా వాహనం ఏర్పాటు చేసి ప్రచారం చేసే కన్నా ప్రతిరోజు వాడే చెత్త సేకరణ వాహనం ద్వారానే లబ్ధిదారులకు వివరించాలని మున్సిపల్ అధికారులు భావించారు. దీనిలో భాగంగా ఈ వాహనం ద్వారా పట్టణమంతా ప్రచారం చేశారు. లబ్ధిదారులు ఎవరు సచివాలయాలు, బ్యాంకుల దగ్గరికి వెళ్ళొద్దని పెన్షనర్లు అంతా ఇంటి దగ్గరే ఉండాలని, సంబంధిత అధికారులు వచ్చి అందిస్తారని చెప్పడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు ధ్రువీకరించారు.

# పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి : చల్లా దానయ్య



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని లిఖితపూడి గ్రామ సచివాలయం నందు మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ న్యాయ ఇటీవల కాలంలో వేలాది మంది స్త్రీలు, పిల్లలతో బాటు, విదేశాలలో చదువులకు వెళ్లిన పురుషులను కూడా అక్రమ రవాణాకు గురవుతున్నారని అన్నారు.అక్రమ రవాణా అనేది తీవ్రమైన నేరం,మానవ హక్కులకు తీవ్రమైన ఉల్లంఘన ఆడపిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. ప్రేమతో తమ పిల్లలకి ద్విచక్రవాహనంతో పాటు హెల్మెట్ కూడా ఇవ్వండి. ఈ కార్యక్రమంలో న్యాయవాది,లీగల్ సర్వీసెస్ సభ్యులు వై.దేవేంద్ర ఫణికర్, వై.సతీష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ కె.చిట్టి పద్మజ, ఎన్.ఆనంద్ బాబు,రూరల్ ఎ.ఎస్.ఐ శ్రీనివాస్ ,గ్రామ సర్పంచ్ పి.చిట్టిబాబు, సచివాలయం మహిళ పోలీస్ కె.దుర్గ,అంగన్వాడీ డ్వాక్రా మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ



**కలిదిండి,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అందరూ ప్రభుత్వం ఇస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్స్ కిడ్స్ ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస రావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిడ్స్ ను ఉపాధ్యాయులు గ్రామ పెద్దలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనమును పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాగిడి వీరబ్రహ్మం, అంద్రాజు దుర్గారావు,నల్ల మోతి వెంకటేశ్వరరావు, తిరుమణి పాండురంగారావు, తిరుమణి గోపాలకృష్ణ, మోకా రాంబాబు, ఒడుగు గణపతి, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, దున్న సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు ఎన్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన సమయంలోగా నాబార్డ్ పనులు

**- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో నాబార్డ్చే చేపట్టబడిన రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (ఆర్ ఐ డి ఎఫ్) పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లాలో నాబార్డ్చే చేపట్టిని ఆర్.ఐ.డి.ఎఫ్.పనుల ప్రగతిపై అధికారులతో డిఎల్ఆర్సి సమావేశంలో కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో జిల్లాలో 11 శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాలలలోని పలుమౌలిక సదుపాయాలు కల్పించేందుకు వివిధ ప్రాజెక్టులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అద నపు తరగతి గదులు, టాయిలెట్స్, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమంలో భాగంగా పాఠశాలలు, వసతి గృహాలలలో మౌలిక సదుపాయాలు, అర్ డబ్ల్యూఎస్ ద్వారా గ్రామీణ,పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి ద్వారా రోడ్లు నిర్మాణం, ఐసిడిఎస్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం,అధునాతన వైద్య పరికరాలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంద న్నారు. తదుపరి సమావేశానికి అధికారులు పూర్తి అవగాహనతో నివేదికలతో హాజరవ్వాలని ఆదేశించారు. సమావేశంలో నాబార్డ్ డిడిఎం అనీల్ కాంత్, వ్యవసాయ శాఖ జెడి ఎస్ కె అబీబ్ భాషా, డిఇఓ ఎస్.అబ్రహాం,సర్వశిక్షా అభియాన్ ఇఇ రమణకుమారి,ఐసిడిఎస్ పిడి పద్మావతి,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇన్ వి.సత్యనారాయణ,ఉధ్యానవన శాఖ డిడి రామ్మోహన్,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏలూరు నగరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకెళ్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) అన్నారు. ఇదేక్రమంలో తాజాగా ఏలూరు పవర్పేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏలూరు కార్పొరేషన్ ఏఈలు, డీఈలు,ఎస్ఈలతో ఎమ్మెల్యే బడేటి చంటి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల పరోగతిని స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏలూరు నగరాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే తమ లక్ష్యమన్నారు. రోడ్ల మరమత్తులు, డ్రైన్లలో షిల్ట్ తొలగింపుతో పాటూ అవసరమైన చోట తాత్కాలిక ప్రాతిపదికన కచ్చా డ్రైన్లను త్రవ్వించి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. వర్షాకాలం అనంతరం అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టనున్నామని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థకో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పెంట్లమ్మ అమ్మవారికి ఆషాడపు సారె





**పెంటపాడు,మేజర్న్యూస్:** కస్పా పెంటపాడు గ్రామంలో వేంచేసియున్న పెంట్లమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ఆషాడ మాసం పురస్కరించుకుని సారె అందించారు.

పెంట్లమ్మ అమ్మవారికి గ్రామ ఇలవేల్పు అయినటువంటి వేణుగోపాల స్వామి ఆలయం బైరాగిమఠం నుండి చీర-సారె మహోత్సవ కార్యక్రమం గ్రామ ఆడపడుచులతో, గ్రామస్తుల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పంతంశేఖర్,తెలుగుదేశం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గంధంసతీష్,గ్రామసర్పంచ్ పీతల సత్యనారాయణ, బైరాగి మఠం ఈవో రవి శంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, నరిసే సోమేశ్వరరావు, ఆదిరెడ్డి శివ, అల్లాడి వెంకట్రావు, ఆదిరెడ్డి సన్నీబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాలస్థీనా పై ఇజ్రాయిల్ నరమేధం ఆపాలి



**పెనుగొండ,మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్లో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం దుర్మార్గపు దాడి, నరమేధం ఆపాలని పలువురు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా కుట్రలు ఖండించారు. ఇజ్రాయిల్ దురాక్రమణ నుండి పాలస్తినా ను విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు షేక్ పాదుషా మాట్లాడుతూ మన ప్రధాని మోదీ ఇజ్రాయిల్ దాడికి సంఘీభావం తెలపడం దారుణమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీనాయకులు మాదాసు నాగేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు,ఆర్ వెంకటేష్,శీలం ఏసు,ఇంకా పలువురు పాల్గొని పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలిపారు.

# అక్రమార్కులకు అడ్డాగా మారిన కైకలూరు..?

**- యధేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా !**
**- ఏకంగా ఎమ్మెల్యే పేరుని అడ్డు పెట్టుకొని నిర్మాణం చేస్తున్న వైనం**
**- చోద్యం చూస్తున్న రెవెన్యూ,పంచాయతీ అధికారులు**



**కైకలూరు,మేజర్ న్యూస్:** దశాబ్దాల క్రితమే గత పాలకులు, భవిష్యత్తులో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, దానికి అనుగుణంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజా అవసరాల నిమిత్తం కొంత భూమిని వివిధ శాఖల భూముల రూపంలో ఉంచటం జరిగింది. కానీ నేటి సమాజంలోని అక్రమార్కులు ఆభూములపై కన్నేసి ఆ భూములను ఎదేచ్ఛగా ఆక్రమించుకొని అమ్మకాలు సైతం జరుపుతున్న పరిస్థితి నెలకొంది. వివరాలులోకి వెళితే కైకలూరు పట్టణ పరిధిలోని వైయస్సార్ నగర్ శివారు ప్రాంతంలో అక్రమ ఇంటి నిర్మాణం జరుగుతున్న వైనం.. ఆ ప్రాంతంలో ఒక పశువుల కాపరి అతనిని చూస్తే అయ్యో పాపం పేదవాడు అనిపిస్తుంది. కానీ అతను చేసే పనులు చూస్తే వామ్మో అనిపిస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వ భూమిలో ఏకంగా అక్రమ ఇంటి నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో అప్పటి వైసిపిఎమ్మెల్యేదూలం నాగేశ్వర రావు సంఘటన స్థలం దగ్గరికి వెళ్లి పరిశీలించి ఇంటి నిర్మాణంలో ఉన్న పిల్లర్సను తొలగించి,ఈభూమినిఅంగన్వాడి కేంద్రానికి కేటాయించారు. అనంతరం ఎన్నికలురావడం ప్రభుత్వం మారడంతోమళ్లీఈ అక్రమార్కుడు ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాడు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసిన బేకాతర్ చేస్తూ నిర్మాణం పనులు కొనసాగిస్తున్నాడు అదేమని స్థానికులు ప్రశ్నించగా స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఇంటి నిర్మాణ పనులు చేసుకోమని చెప్పటమే కాకుండా ఏదైనా సమస్య వస్తే నేను చూసుకుంటానని హామీ ఇచ్చారని చెప్పటం కోసం ఎరుపు ప్రజా ప్రతినిధి పేరు అడ్డం పెట్టుకుని ఇంటి నిర్మాణం చెయ్యటమే కాకుండా ధీమా వ్యక్తం చేసి అందర్నీ ఆశ్చర్య పోయేలాగా మాట్లాడటం ఆశాస్పదంగా ఉంది..పలుసందర్భాల్లో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమార్కులను సహించేదే లేదని బహిరంగ సభల్లో ఆయన చెప్పినారు. కానీ ఇతగాడు విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండా ఆయన పేరుని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# రవీంద్ర ప్రసాద్కు జాతీయ బంగారు నంది అవార్డు

**దెందులూరు,మేజర్ న్యూస్ :** గంగన్నగూడెం గ్రామానికి చెందిన సిఆర్డిఏ అధికారి శృంగా రవీంద్ర ప్రసాద్ కు హైదరాబాదులో జాతీయ బంగారు నది అవార్డు ప్రదానం చేశారు. రెండు రాష్ట్రాల్లో దాదాపుగా అవసరమైన 30 వేల మందికి రక్తం సరఫరా చేసినందుకు రవీంద్ర ప్రసాద్కు ఈ అవార్డును విశ్వవిఖ్యాత ఆర్ట్ అండ్ కల్చరల్ అకాడమీ,గౌతమేశ్వర గోసంరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ చైర్మన్ విద్యాసాగర్ గురూజీ అవార్డును ప్రధాన చేశారు.

# ఎమ్మెల్యే కారు పై జరిగింది దాడి కాదు

**- పోలవరం డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి వెల్లడి**





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కారు అద్దాలు పగలడం వెనక ఎటువంటి కుట్ర లేదని,జరిగింది దాడి కాదని, ప్రమాదవశాత్తు జరిగిందని పోలవరం డిఎస్పి ఎన్ సురేష్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం జీలుగుమిల్లిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.క్రాంత్ కుమార్తో కలిసి ఆయన విలేకరుల సమావేశ నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం రాత్రి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కారు అద్దం పగలడం వెనక ఎటువంటి కుట్రకోణం కాదని అన్నారు. తమ సిబ్బందితో అన్ని రకాల విచారణలు చేసిన తర్వాత నిర్ధారణ చేసినట్లు వెల్లడించారు. అయితే ఎమ్మెల్యే ఇంటి వద్ద కారుకు షెడ్డు వేస్తున్న సమయంలో వెనక అద్దానికి అక్కడ ఉన్న రాడ్డు తగిలిందని దానిని గుర్తించకపోవడం,అదే రోజు రాత్రి ఎమ్మెల్యే సిబ్బంది జీలుగుమిల్లి వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లే సమయంలో ట్రైబల్ గురుకుల పాఠశాల వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ ఎక్కి దిగగానే అద్దం చిట్లి పడిపోయినట్లు వెల్లడించారు. ఒక్కసారిగా అద్దం చిట్లి పడిపోవడంతో హఠాత్తుగా జరిగిన సంఘటనతో ఎమ్మెల్యే సిబ్బంది దుండగులు దాడి చేసినట్లు భ్రమపడి భయభ్రాంతులకు గురై ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడించారు. అంతేకాని ఎటువంటి దాడి కాదని డిఎస్పి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు నిరంతరం రక్షణ కల్పిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం,కొయ్యలగూడెం,టి నరసాపురం ఎస్సైలు వి చంద్రశేఖర్, వెంకన్న, మహేశ్వరరావు, విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య ఒక్కటే అభివృద్ధికి రాజ మార్గం

**- యువత చేతిలో దేశ భవిష్యత్**
**- మంత్రి డాక్టర్ నిమ్మల**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ ఏయస్యన్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మంత్రి రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, విద్యాశాఖను ప్రక్షాళన చేసి కార్పోరేటు కళాశాలలు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి గొప్ప స్వాతంత్ర సమరయోధులు,దాతృత్వం కలిగిన వ్యక్తి అని, నేను అధ్యాపకుడిగా పని చేశానని,కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనుట చాలా సంతోషంగా ఉందన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి కళాశాలలో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒకప్పుడు సాఫ్ట్వేర్ బెంగళూరు,చెన్నైలు ఉండేవని,హైదరాబాదు, సైదరాబాదు సాఫ్ట్వేర్లకు చిరునామాగా చంద్రబాబు మార్చారని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.కె.మల్లేశ్వర రావు,సర్వశిక్షా అభియాన్ ఏఇ వి.వేంకటేశ్వర రావు,నాయకులు పెచ్చెట్టి బాబు,మహ్మద్ జానీ,ఉన్నమట్ల కపర్థి,ధనాని సూర్య ప్రకాష్, జక్కంపూడి కుమార్,పీతల శ్రీనివాస్,బోణం చినబాబు,బొక్కా రమాకాంత్,కొల్లి కొండ ప్రసాదు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎం.ఆర్.వి కథకు విశిష్ట బహుమతి

పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండకు చెందిన కవి,కథ ,నాటక రచయిత ఎం.ఆర్.వి సత్యనారాయణమూర్తి కథ 'వాక్యాంగళ్' కు విశిష్ట బహుమతి లభించింది.మంగళవారం మూర్తి విలేకరులతో మాట్లాడుతూ మాధురి అంతర్జాల పత్రిక వారు నిర్వహించిన జాతీయస్థాయి కథల పోటీలో తన కథ 'వాక్యాంగళ్' కు విశిష్ట బహుమతి లభించిందని సంపాదకులు కె.శ్రీనివాసరావు తెలిపారని అన్నారు.600 కు పైగా రచనలు చేసి ఎన్నో బహుమతులు, అవార్డులు పొందిన మూర్తిని ఎస్వీకేపీ డాక్టర్ కె ఎస్ రాజు ఆర్ట్స్,సైన్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు, త్యాగరాజ గానసభ అధ్యక్షురాలు డాక్టర్ కె.అన్నపూర్ణ,డాక్టర్ బివిఎస్ సూర్యనారాయణ రాజు, విశ్రాంత తెలుగు లెక్చరర్ డాక్టర్ ఆర్.రామ్మోహన్ రావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు జయంతి వెంకట శాస్త్రులు, నేమాని సుబ్బారావులు అభినందనలు తెలిపారు.



## జిల్లా ఎస్పీతో ఎమ్మెల్యే బడేటి చంటి భేటీ

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ను ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మర్యాదపూర్వకంగా కలిశారు.

# కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

### – మంత్రి కందుల దుర్గేష్‌కు వినతి

**రాజమహేంద్రవరం/ ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సకల కళాకారుల సంక్షేమ సంఘం ఏలూరు ఆధ్వర్యంలో రాష్ట్ర కళాకారుల ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని మంగళవారం ఉదయం రాజమండ్రి లోని వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.కళాకారుల సమస్యలతో కూడిన వినతి పత్రం మంత్రికి అందించడం జరిగింది.వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,మంత్రి వర్గంలో,సాంస్కృతిక శాఖ అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో కళాకారులు చేసిన ప్రభుత్వ ప్రదర్శనల బకాయిలు విడుదల,వృద్ధ కళాకారుల పెన్షన్ పెంపు, కళారంగాన్ని కూడా ఒక వృత్తిగా గుర్తించాలని,200మంది యువ నాట్యాచార్యుల ఉద్యోగాలు తిరిగి పునరుద్ధరించాలని, రంగస్థలం మాత్రమే కాక జానపద భజనలు, కోలాటాలు,పగటి వేషాలు, వంటి ప్రతి రంగంలో వారిని కళాకారుడిగా గుర్తించాలి అనే 12 సమస్యలతో



వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు దువ్వి రామారావు నేతృత్వంలో రాష్ట్ర కోశాధికారి నాట్యాచార్య దువ్వి హేమసుందర్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు తలంశెట్టి మాధవరావు,వివిధ జిల్లా మండల నాయకులు అనిపెద్ది రాధాకృష్ణమూర్తి,సుబ్బయ్యాచారి, తవ్వా నరసింహారావు,ప్రత్తిపాటి గంగారావు, బోను ఉమామహేశ్వర రావు, బేతా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగి వాహనం నడిపినందుకు 10రోజుల జైలు శిక్ష


**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాలపై ఏలూరు రూరల్ ఎస్సై రాజా రెడ్డి వారి సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహించారు. తుంపాల రాంబాబు అనే యువకుడు మాదేపల్లి గ్రామము మద్యం సేవించి వాహనం నడుపుచుండగా అతనిని అదుపులోనికి తీసుకొని ఏలూరు కోర్టులో హాజరపరచారు.మెజిస్ట్రేట్ మద్యం తాగి బండి నడిపిన రాంబాబుకు 10 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఏలూరు రూరల్ ఎస్సై రాజా రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ ను అధికారులు ఉత్తర్వులు ప్రకారం ప్రతిరోజు నిర్వహిస్తామని, ఎవరైనా తాగి మోటార్ సైకిల్ గాని వాహనాలను గాని నడిపితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం అంటే వాహనం నడిపే వ్యక్తికే కాకుండా ఏ తప్పు చేయని ఎదుటి వ్యక్తికి కూడా హాని కలిగించిన వారు అవుతారని వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు కూడా హాని తలపెట్టిన వారు అవుతారని గ్రహించాలని ప్రతి వ్యక్తి కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరికలు జారీ చేశారు.

## నగర పాలక సంస్థ చే దోమల నివారణ చర్యలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారితో 10వ డివిజన్‌లో దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. అగ్రహారం,కల్పన థియేటర్ రోడ్డు,హాయ్ టీ సెంటర్ మెయిన్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూనలకు స్ప్రేయింగ్, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్,ఖాళీ స్థలలోఉన్న నిలవనీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.మాలతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బచ్చు మురళీకృష్ణ,మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి, మలేరియా సూపర్వైజర్ డి.దుర్గారావు,శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ఆరోగ్య కార్య దర్శి,ఆశా కార్యకర్తలు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.


## అపరచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమణ రవాణా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ స్థానిక సెయింట్ గ్జేవియర్ బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవ అక్రమ రవాణా సర్వసాధారణం అయిందని,బాలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అపరిచిత వ్యక్తులు ఎదురైనప్పుడు వారితో జాగ్రత్తగా ప్రవర్తించాలని దగ్గర్లోని ఉపాధ్యాయులు కానీ, తల్లిదండ్రులకు కానీ తెలియచేయాలని సూచించారు.అటువంటి పరిస్థితులు ఎదురైనప్పుడు 1098 కానీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కానీ సంప్రదించాలని వారికి ఉచిత న్యాయ సహాయం అందించ బడుతుందని సూచించారు. కార్యక్రమంలో పానల్ లాయర్ కూన కృష్ణారావు, ట్రైనీ మాస్టర్ టి.సుబ్బారావు, సోషల్ వర్కర్ మేతర అజయ్ బాబు, పాఠశాల ఉన్నత ఉపాధ్యాయులు ఐ. రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ఏలేరుపాడు,కుక్కునూరులలో ఉపాధి హామి బకాయిలు చెల్లించాలి



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలేరుపాడు,కుక్కునూరులలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ముంపు గురైన గ్రామాలలోని పేదలకు సంబంధించి ఉపాధి హామీ పనుల బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏలేరుపాడు మండలంలో అనేక గ్రామాలు పెద్దవాగు గండి వల్ల ముంపు గురై ప్రజలు సర్వస్వం కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులు ఉపాధి హామీ డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు అధికారులు ముంపు ప్రాంతాలను సందర్శించి తమదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని కానీ ఉపాధి హామీ పనులు చేపట్టిన అధికారులు మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఎప్పటికైనా డ్వామా పిడి స్పందించి వెంటనే ఏలేరుపాడు, కుక్కునూరు మండలాల సంబంధించి ముంపు గ్రామాల పేదలకు ఉపాధి హామీ చేసిన వారికి బకాయి కూలీ డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు.

## వరద ప్రాంతాలను సందర్శించిన బిజెపి నాయకులు



**ఆచంట,మేజర్ న్యూస్:** ఆచంట మండలంలోని పెదమల్లం, కోడేరు గ్రామాలలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులతో వరద ప్రభావిత ప్రాంతాలను బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ సందర్శించారు. లంక గ్రామాలలో అక్కడి పరిస్థితులను రైతుల ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆచంట వేమవరం గ్రామంలో నీట మునిగిన పంటపొలాలను సందర్శించారు.అక్కడి రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాసరి బాబి, జిల్లా ఉపాధ్యక్షురాలు బలుసు మాధవీలత,మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నేదునూరి శ్రీనుబాబు, నేలపూడి ఏసురత్నం, చదలవాడ శేఖర్ బాబు, దిర్శిపో శ్యాంబాబు, కాసుల సాయి, రామిశెట్టి రామచంద్ర రావు, పెనుగొండ మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూర్,పెనుమంట్ర మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్, జనసేన నాయకులు ఆదిమూలం మణికంఠ, తెలుగు దేశం నాయకులు అంజూరి శరాబందురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుకు మరమ్మతులు చేయరా ?

**– రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** వర్షాల దాటికి మారుమూల ప్రాంతాల్లోని రహదారులు అధ్వానంగా తయారయ్యి రాకపో కలను స్తంభింప చేశాయి. గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చింతకొండ, గొట్టలరేవు, రెడ్డి బొడ్డేరు గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకుపోయి అద్వానంగా తయారయింది. వర్షాల దాటికి రోడ్డు కొట్టుకుపోవడంతో ద్విచక్ర వాహనాలు తప్ప ఆటోలు గాని వేరే వాహనాలు గాని ఆయా గ్రామాలకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. మళ్లీ వర్షాలు కురిస్తే ఉన్న కొద్దిపాటి రోడ్డు కూడా పూర్తిగా కొట్టుకుపోయె పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మత్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## జీ తెలుగు సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ మన రాజమండ్రి,విజయవాడలో




**రాజమండ్రి,మేజర్‌న్యూస్:** విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన రాజమండ్రి, విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తోంది. 15–30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. రాజమండ్రిలో ఆగస్టు 03న కలామ్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్, కన్నమ్మ తల్లి స్ట్రీట్, అల్కాట్ గార్డెన్స్, మెయిన్ రైల్వేస్టేషన్ ఎదురుగా, ఆగస్టు 04న విజయవాడలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్సెస్, గురునానక్ కాలనీ, పటమట హైస్కూల్ రోడ్, బెంజ్ సర్కిల్ సమీపంలో ఆడిషన్స్ జరగనున్నాయి.

వివరాల కోసం 9154670067 నెంబర్పై సంప్రదించవచ్చు. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్ మిస్ కావద్దు! అంతేకాదు ఔత్సాహికులు ఆగస్టు 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్కి వాట్సాప్ లేదా ztsaregamapa@zee.com ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు 'సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి!

# ప్రకృతి వ్యవసాయం లాభసాటిది


**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం వలన రైతుకు మేలు జరగడమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుందని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా ప్రకృతి వ్యవసాయం శాఖ కు వచ్చిన డ్రమ్ములను మంగళవారం ఆయన వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 75 డ్రమ్ములు మంజూరు కాగా జీలుగుమిల్లి 39 తాటియాకులగూడెం 12 రాచన్నగూడెం 11 స్వర్ణ వారి గూడెం 5 ములగలంపల్లి 8 మంది రైతులకు ఉచితంగా అందజేశారు. ప్రకృతి వ్యవసాయం అధికారుల సూచనల మేరకు ఈ డ్రమ్ములలో ప్రకృతి ప్రసాదంగా వచ్చే ఆకులు కాండాలతో కషాయాలు తయారు చేసుకుని పంటలకు వాడి మేలైన పంటలను పండించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, గద్దె సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ నాయకులు గారపాటి శ్రీనివాసరావు,



ఎన్ఎఫ్ఏ హుస్సేన్, ఎంటిఎల్ దినేష్,ఎంటిలు ధర్మరాజు,శాంత కుమారి, ఎల్టునాగలక్ష్మి,లక్ష్మణ్,నాగేశ్వరరావు, ఐసిఆర్పిలు పాపారావు వెంకటేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి స్వంత ఇంటి కల నెరవేర్చనున్న కూటమి ప్రభుత్వం : బిజెపి నేత జిఆర్‌కె

**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్రసచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి,నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారధి స్థలం కలిగి ఉన్న,నిరుపేదలైన ప్రతి ఒక్కరికి గృహ వసతి సౌకర్యం,సొంత స్థలము లేని వారికికూడా గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు,పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు నివేశన స్థలాన్ని ఏర్పాటు చేసి, గృహ వసతి కల్పించాలని నిర్ణయించడం,హర్షణీయంమని నియోజక వర్గ బిజెపి కన్వీనర్ జిఆర్ కె రంగారావు అన్నారు.



మంగళవారం విలేకరుల సమావేశంలో జిఆర్‌కె మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం పట్టణాలలో ఒక్కొక్కరికి 2లక్షల 50 వేల రూపాయలు అదనంగా ఎన్డీఏ కుటుంబంలోని రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష యాభై వేలరూపాయలను వెరసి 4లక్షలరూపాయలు ప్రభుత్వం మంజూరు చేసేవిధంగా అడుగులు వేయడాన్ని అయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రాధాన్యత ఉన్న శాఖని నూజివీడు అసెంబ్లీ నుండి గెలుపొందిన కొలుసు పార్థసారథికి అప్పజెప్పడం మనకెంతో గర్వకారణం అని జిఆర్‌కె అన్నారు.

# అపరచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమణ రవాణా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ స్థానిక సెయింట్ గ్జేవియర్ బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవ అక్రమ రవాణా సర్వసాధారణం అయిందని,బాలలు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు,అపరిచిత వ్యక్తులు ఎదురైనప్పుడు వారితో జాగ్రత్తగా ప్రవర్తించాలని దగ్గర్లోని ఉపాధ్యాయులు కానీ, తల్లిదండ్రులకు కానీ తెలియచేయాలని సూచించారు.అటువంటి పరిస్థితులు ఎదురైనప్పుడు 1098 కానీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ




కానీ సంప్రదించాలని వారికి ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని సూచించారు. కార్యక్రమంలో పానల్ లాయర్ కూన కృష్ణారావు, ట్రైనీ మాస్టర్ టి.సుబ్బారావు, సోషల్ వర్కర్ మేతర అజయ్ బాబు, పాఠశాల ఉన్నత ఉపాధ్యాయులు ఐ. రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగోళ్ళ జనార్ధన రావు కళ్యాణమండపంలో మంగళవారం ఉచిత గుండె వైద్యం శిబిరాన్ని లయన్ వజ్రపు కోటేశ్వరరావు ప్రారంభించగా ఏకో విభాగాన్ని తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్లవేంకట్రావు బాబి ప్రారంభించారు ఈ శిబిరానికి విచ్చేసిన డాక్టర్ అత్తులూరి రవికాంత్ ఎండి డిఎం కార్డియాలజీ కన్సల్టెంట్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ యశోద హాస్పిటల్ సోమాజిగూడవారు మాట్లాడుతూ గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అచ్చటనున్న పేషెంట్లకు తగు సూచనలు చేశారు. వీరితోపాటు వచ్చిన హాస్పటల్ సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొన్న 175 మంది పేషెంట్లకు బిపి, షుగర్, ఈసీజీ, ఏకో టెస్టులు వంటివి ఉచితముగా చేయగా వాటిని డాక్టర్ రవికాంత్ పరిశీలించి అవసరమైనవారికి తగు ప్రిస్క్రిప్షన్ రాసి తగు సూచనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొన్న పేషెంట్లకు ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యర్రమిల్లి విశ్వేశ్వరరావు (విస్సు), కార్యదర్శి అప్పన హరిప్రసాద్, కోశాధికారి నూలు సూరిబాబు, సంఘ అడ్వైజర్ నంబూరి విశ్వనాథం, కో–ఆర్డినేటర్ నంబూరి శ్రీనివాస్ తదితరులు వారి వారి సేవలను అందించారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం : యువకుడి మృతి



**దెందులూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్,నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య ఆదేశాలపై పెదవేగి ఇంచార్జ్ సిఐ ఎండి అబ్దుల్ నబి ఆధ్వర్యంలో దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ స్వామి సిబ్బందితో కలిసి జాతీయ రహదారి ఎన్‌హెచ్ 16 పై ప్రమాదాల నివారణ చర్యలను నిర్వహించారుమంగళవారం తెల్లవారు ఝామున 2 గంటల సమయంలో రాజమండ్రి వైపునుండి విజయ వాడు వైపు వెలుతూన్న మోటారు సైక్లిస్ట్ సోమవరప్పాడు గ్రామంలోని వేసగాని బ్రిడ్జి దగ్గర చీకటిలో కనబడక ప్రక్కనే ఉన్న సిమెంట్ రాళ్ళను డీకొట్టగా అతని తలకు బలమైన గాయాలయ్యి మరణించారు. ఈ నేపద్యంలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా దెందులూరు ఎస్ఐ చొరవ తీసుకుని ఎన్‌హెచ్ అధికారులతో కలిసి జాతీయ రహదారి వెంబడి ప్రమాదాలు జరుగకుండా హైవే అధికారులకు తగిన సూచనలు ఇచ్చి అక్కడ ఉన్న సిమెంట్ రాళ్ళను తొలగించి రేడియం స్టిక్కర్లు, రేడియంకోనులు,డ్రమ్ములు,సైన్ బోర్డులు, బారికేడ్లు ఏర్పాట్లు చేశారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం పోరాటం : సిఐటియు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక పాత బస్టాండ్ సెంటర్ త్రిచక్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) అధ్యక్ష ఎన్నికలు స్థానిక ఆటో స్టాండ్ నందు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో గెలుపొందిన అడ్డాల రాజు నానికి ఏలూరు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రధానకార్యదర్శిజె గోపి,ఉపాధ్య క్షులు చక్రాలఅమర్‌కుమార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జెగోపి ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. కోలా రాజా, బి. త్రినాథ్, శివ, బొడ్డేపల్లి చంద్ర శేఖర్, మాత్రపు రమేష్ ఎన్నికల నిర్వహణ కమిటీలో ఉన్నారు.